# ప్రధానిపై ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు ఇల్లందులో భగ్గుమన్న కమలదళం

తొలి సమయం, ఇల్లందు;ఏప్రిల్, 23:

దేశ ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ప్రధానిని ఉద్దేశించి టెర్రరిస్ట్ అంటూ ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలి వ్వడమేనని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇల్లందులో భారతీయ జనతా పార్టీ శ్రేణులు భారీ ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టాయి.

**దిష్టిబొమ్మ దహనం – నిరసన జ్వాలలు:**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు, ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి ఆధ్వర్యంలో బుగ్గవాగు బ్రిడ్జి సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి, మల్లికార్జున ఖర్గేకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను తెలియజేశారు.

**సీనియర్ నాయకుల ఆగ్రహం:**

ఈ నిరసనలో పాల్గొన్న సీనియర్ నాయకులు మావూనూరి మాధవ్, గుగులోత్ రాంచందర్ నాయక్, శివకుమార్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ముందు భారత ఖ్యాతిని పెంచుతున్న ప్రధానిపై ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ నైతిక పతనాన్ని సూచిస్తోందని విమర్శించారు. అధికార దాహంతో ప్రతిపక్షాలు భాషా మర్యాదను విస్మరిస్తున్నాయని మండిపడ్డారు.

**ప్రజాస్వామ్యానికి ముప్పు:**

రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమని, కానీ దేశాధినేతను ఉగ్రవాదితో పోల్చడం దేశ సార్వభౌమాధికారాన్ని కించపరచడమేనని నేతలు ధ్వజమెత్తారు. ఖర్గే తక్షణమే దేశ ప్రజలకు, ప్రధానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాసనాల రామయ్య, రాజ్ కుమార్ పాసి, క్తైరి వంశీధర్ గౌడ్, ఓరుగంటి నర్సింహా రెడ్డి, సాయి విశాల్ పాసి, పెద్దబోయిన సునీత, విద్యావతి పాసి, సుమలత శంక్వర్, ధుల్లు బాయి, లీలా బాయి, సునీత పాసి, గడ్డం శ్రావణి, సంజన పాసి, ఉషా తదితర నాయకులు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందిరానగర్ గ్రామపంచాయతీలో చలివేంద్రాల ఏర్పాటు



తొలి సమయం, ఇల్లందు;ఏప్రిల్, 23:

మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టిన ఇందిరానగర్ గ్రామపంచాయతీ, రెండు చలివేంద్రాల కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం సర్పంచ్ పాయం లలిత అధ్యక్షతన నిర్వహించబడింది. గ్రామంలో వేసవి కాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పరిశుభ్రమైన మంచినీరు అందించాలనే లక్ష్యంతో ఈ చలివేంద్రాలు ప్రారంభించామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాసు , ఉప సర్పంచ్ బి. ఆదిత్య , వార్డు సభ్యులు టి. రమాదేవి, బి. రమాదేవి, శ్రీకాంత్, పాసి, ఊకె. చుక్కమ్మ, జె. సుజాత, బి. రాకేష్, బి. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ ప్రజలు మరియు మల్టీ పర్పస్ వర్కర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని చలివేంద్రాల ఏర్పాటు విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు ఈ చర్యను అభినందిస్తూ వేసవిలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

## సొసైటీ వద్ద మొక్కజొన్న రైతుల ఆందోళన



తొలి సమయం కొత్తగూడ 23 ఏప్రిల్ 2026

గూడూరు మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం వద్ద మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. సొసైటీ ద్వారా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ 15 రోజులు దాటినా ప్రారంభం కాకపోవడంతో రైతుల్లో ఆగ్రహం వెల్లివిరిసింది.బస్తాల కొరత, పంపిణీలో పారదర్శకత లేకపోవడం వంటి ఆరోపణలతో రైతులు సొసైటీ కార్యాలయంలోకి దూసుకెళ్లి సిబ్బందిని నిర్బంధించారు. కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించిన వారికే బస్తాలు ఇస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపించాయి. తెల్లవారుజామున నుంచే బస్తాల కోసం వేచి ఉన్న రైతులు, సొసైటీ ప్రహరీ గోడలపై కూర్చొని ఆందోళన కొనసాగించారు. ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులతో రైతులకు వాగ్వివాదం చోటుచేసుకుంది.మొక్కజొన్న కొనుగోళ్లను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ రైతులు జాతీయ రహదారిపై కూడా ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.రైతుల డిమాండ్లపై అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## కొత్తగూడ జీసీసీ కొనుగోలు కేంద్రంలో వర్షం కలకలం



తొలి సమయం కొత్తగూడ 23 ఏప్రిల్ 2026



కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రం వద్ద సోమవారం అల్లకల్లోలం నెలకొంది. ఉదయం నుంచే మండుతున్న ఎండలో తమ వన ఉత్పత్తులు, ధాన్యం, ఇతర సరుకులతో కేంద్రానికి చేరుకున్న రైతులు, గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారి భారీ వర్షం కురిసింది.ఎండ తీవ్రతతో అలసటకు గురైన ప్రజలు కొంత ఉపశమనం పొందుతామనుకునేలోపే కురిసిన ఆకస్మిక వర్షం కొత్త సమస్యలకు దారితీసింది. కొనుగోలు కోసం తీసుకొచ్చిన సరుకులు తడిసిపోకుండా కాపాడుకోవడానికి ప్రజలు పరుగులు పెట్టారు. కేంద్రం వద్ద తగినంత షెడ్లు, తార్పులు, నిల్వ సదుపాయాలు లేకపోవడంతో సరుకులు వర్షానికి తడిసి నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.వర్షం కారణంగా కొనుగోలు ప్రక్రియ కొంతసేపు నిలిచిపోయింది. అధికారులు, సిబ్బంది కూడా సరుకులను కాపాడే పనిలో నిమగ్నమవ్వడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. పలువురు రైతులు, గిరిజనులు తమ సరుకులు తడిసిపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఎండలో గంటల తరబడి వేచి ఉండి, చివరకు వర్షం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సం దర్భంగా బాధితులు మాట్లాడుతూ, వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలని కోరారు. పెద్ద షెడ్లు, తాత్కాలిక గోదాములు, తార్పులు ఏర్పాటు చేసి సరుకులు భద్రంగా ఉంచుకునే సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తాగునీరు, నీడ, విశ్రాంతి కోసం ఏర్పాట్లు చేయాలని కోరారు.అధికారులు స్పందించి పరిస్థితిని సమీక్షించినట్లు తెలిసింది. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. అయినప్పటికీ, తక్షణ చర్యలు తీసుకుని రైతులు, గిరిజనులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు



తొలి సమయం కొత్తగూడ 23 ఏప్రిల్ 2026

గూడూరు మండల పరిధిలో ప్రమాదం చోటుచేసుకుంది. భూపతిపేట నుంచి కొత్తగూడకు వెళ్లే ప్రధాన రహదారిపై, నాజా తండా సమీపంలోని రాళ్లవాగు వద్ద వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఒక యువకుడిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో గంగారం మండలం మడగూడ గ్రామానికి చెందిన వాసుకి అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటన జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.ప్రమాదం జరిగిన వెంటనే వాహనం అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు. కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న వాహనం మరియు డ్రైవర్‌ను గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. స్థానికులు రహదారిపై వాహనాలు అతివేగంగా సంచరిస్తున్నాయని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## విద్యార్థినులకు సైకిలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



తొలి సమయం, వనపర్తి ఏప్రిల్ 23

వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పార్లమెంట్ సభ్యులు మల్లు రవి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి బ్యాంక్ ఆఫ్ ఇండియా సి ఎస్ ఆర్ నిధులతో వనపర్తిలోని ప్రభుత్వ పాఠశాలలో 500 సైకిళ్లు మంజూరు. వాటిలో 184 సైకిలను జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు సైకిలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో చదువు కుంటున్న 6000 మంది బాలి కలకు త్వరలోనే సైకిల్లను వచ్చే జూన్ నెలలో ఇప్పించ బోతున్నామన్నారు.బాలికలకు మరుగుదొడ్లు నిర్మించా మని, చదువుకుంటున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని, వనపర్తి నియోజకవర్గం లో విద్యావ్య వస్థకు పెద్దపీఠం వేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రజాపాలనలో ప్రజాప్రతినిధులకు దక్కని గౌరవం



తొలి సమయం, వనపర్తి ఏప్రిల్ 23



ప్రోటోకాల్ ఏది అని అడిగితే పోలీసులతో బెదిరింపులా... అన్నాడీ ఎం.ఎల్.ఏ అంతులే ని అరాచకం.సీనియర్ నాయకుణ్ణి సైతం మానసిక క్షోభకు గురిచేసిన వైనం.అల్లరి చిల్లరగాళ్లతో ,పెయిడ్ ఆర్టిస్టు లతో ప్రజాస్వామ్యం ఖూనీ. ప్రజలారా....ఆలోచించండి ప్రభుత్వ కార్యక్రమములో ప్రజల చేత ఎన్నుకోబడిన 22వార్డు కౌన్సిలర్ ఏర్వ. అరుణ శ్రీనివాస్ పేరు ఏదని అడిగితే పోలీసులతో గెంటి వేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు.కార్యక్రమ ప్రారంభో త్సవానికి ముందు స్వయంగా నేను అధికారులను ఫోన్లో నిలదీస్తే మీనా మేషాలు లెక్కించి కొద్ది సమయములో శిలా ఫలకం మారుస్తామనీ హామీ ఇచ్చి మాట తప్పడం హక్కును అడిగితే మా నాయకుణ్ణి బెదిరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. పంచాయతీ రాజు ఏ.ఈ గారు ఏం.ఎల్.ఏ ప్రోద్భలంతో నీవు చేస్తున్న అరాచకాలు చూస్తున్నాం.వెతికి వెతికి అంతు చూస్తాం తస్మాత్ జాగ్రత్త అనుభవం లేక ఏం.ఎల్.ఏ అండతో రెచ్చిపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు ప్రోటోకాల్ పాటించని అధికారుల మీద చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తాం న్యాయం జరగకపోతే న్యాయ స్థానాలను ఆశ్రయిస్తాం ప్రజా స్వామ్యాని కాపాడుకుంటాం.ఎం.ఎల్.ఏ అండ చూసుకొని రెచ్చిపోయిన సో కాల్డ్ నాయ కుల అంతు చూస్తాం.తస్మాత్ జాగ్రత్త అని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ హెచ్చరించారు.

## అనారోగ్యంతో ఉన్న పార్టీ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



తొలి సమయం, వనపర్తి ఏప్రిల్ 23

పెబ్బేర్ మండలం మాలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కృష్ణయ్య అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించా రు.ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షులు వనం రాములు సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ మాలపల్లి సర్పంచ్ అరుణమధు మాజీ ఎంపీటీసీ మొగులన్న వీరస్వామి ఆనంద్ వేణు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌కు ఎన్నికైన విద్యార్థికి ఘన సన్మానం

తొలి సమయం పెబ్బేరు ఏప్రిల్ 23



వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో విలేకరిగా కొనసాగుతున్న బలపాల రమేష్,జమున కూతురు వెల్టూరు గ్రామంలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతూ రాష్ట్ర స్థాయిలో అత్యాధునిక ఉన్నత ప్రమాణాలతో నడపబడుచున్న ప్రభుత్వ పాఠశాల స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ లో ఎనిమిదవ తరగతి లో సీటు సాధించినందువల్ల ఆ పాఠశాల ప్రిన్సిపల్ అనిత, ఉపాధ్యాయ బృందంతో కలిసి గురువారం పాఠశాల ఆవరణలో నిహారికకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నిహారికను సూచిస్తూ ఎన్నికైన పాఠశాలలో పదవ తరగతి తో పాటు ఉన్నత విద్యల పోటీ పరీక్షలైన ఐఐటి, నీట్ తదితర సబ్జెక్టులకు సంబంధించిన ప్రిపరేషన్ ఎలాంటి ఖర్చు లేకుండా అక్కడ చదివి జీవితం ఉన్నత స్థానంలో స్థిరపడవచ్చు అని, వచ్చినా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నంత స్థానంలో ఉండాలని విద్యార్థినీకి సూచించారు. నిహారిక ఎన్నిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోష వ్యక్తం చేశారు.

## పెబ్బేరులో ఘనంగా శ్రీ శ్రీ భగీరథ జయంతి వేడుక



తొలి సమయం పెబ్బేరు ఏప్రిల్ 23

ఒంటి కాలుపై కఠోర తపస్సు చేసి ఆ పరమశివుని ఒప్పించి భూమిపైన ఉన్న జీవకోటికి ప్రాణదారమైన గంగాదేవిని దివి నుండి భువికి తీసుకొచ్చిన మహాపురుషుడు శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా పెబ్బేర్ పట్టణమునందు శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమముకు ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ గారు, కౌన్సిలర్లు ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్,బోయ శంకర్ నాయుడు,శివ సాయి, మంగరాయిమన్యం,వల్లపురెడ్డి సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపి, గార్లు మార్కెట్ చైర్మన్ ప్రమోదీని రెడ్డిగారు, మరియు హిందూ జాగృతి సభ్యులు వేమారెడ్డి, హనుమంత్ రెడ్డి,ఎద్దుల శ్రీనివాస్ రెడ్డి,కార్తీక్,హరి, మహేష్, ఆనంద్ సాగర్, గోనెల అరవింద్, నరసింహనాయుడు, శ్రీనివాసశెట్టి గార్లు హాజరయ్యినారు. మరియు సగర సంగం సభ్యులు జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ సాగర్, జిల్లా నాయకులు ఏపీజే సత్యం సాగర్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు సాగర్, పట్టణ అధ్యక్షులు గుంటి రాముడు సాగర్,మహిళా సంఘం అధ్యక్షురాలు దమయంతి, మరియు సగర సంగం సభ్యులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.